

ఆధార్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి చందన ప్రశాంత్‌రెడ్డి

## ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి

**పాపన్నపేట, జనవరి 18, ప్రభాతవార్త:** ప్రజలు ఆధార కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి చందన ప్రశాంత్‌రెడ్డి అన్నారు. గురువారం పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఆధార్ కేంద్రాన్ని ఎంపిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చందన ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ పాపన్నపేటలో ఆధార్ కేంద్రం అందుబాటులో లేక ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి వ్యయ ప్రసాయాలకు గురయ్యారన్నారు. మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం ఏర్పాటుతో పాపన్నపేటతో పాటు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు సౌకర్యం కల్గిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గురుమూర్తి గౌడ్, ఎంపిటిసి సభ్యులు ఆకుల శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు గౌస్, నాయకులు శెట్టి శ్రీకాంతప్ప, నరేందర్‌గౌడ్, మచ్చెందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీ



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

**జోగిపేట, జనవరి 18, ప్రభాతవార్త:** ఓటు హక్కుపై అవగాహన పెంచే నిమిత్తం గురువారం జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళశాలలో వ్యాసరచన పోటీ నిర్వహించారు. నా ఓటు-నా భవిష్యత్తు, ఓటు ఒక శక్తి అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రమేష్ ఓటు హక్కు అవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.అడవిరాజు, కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ ఏ.గోపాల్, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ అధ్యాపకులు అనసూర్య, పండరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై గ్రామసభ నిర్వహించండి



పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న ఈర్ల వెంకటేష్

**అమీన్‌పూర్, జనవరి 18 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మండలం పటేల్ గూడ ప్రజల సమస్యపై గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించాలని ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షులు ఈర్ల వెంకటేష్‌ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలు సమస్యలు చెప్పుకునే వీలు లేకుండా దాదాపు పదినెలలైనా గ్రామసభ నిర్వహించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా గ్రామసభ నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకోవాలని తెలిపారు.

## ఎంఎంసి కార్యాలయానికి సిఎం ఫొటో అందజేత



చిన్నకోడూరు ఎఎంసి కార్యాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి ఫోటోను అందిస్తున్న పార్టీ నాయకులు

**చిన్నకోడూరు, జనవరి 18, ప్రభాతవార్త :** చిన్నకోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయానికి గురువారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి కనకరాజు, మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ఫోటోను ఎఎంసి సూపర్‌వైజర్ అన్నపూర్ణకు బహూకరించారు. అధికారులు ప్రభుత్వ కార్యాలయాల్లో సిఎం రేవంత్‌రెడ్డి ఫొటో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి ఫొటో ఏర్పాటు చేయాలన్నారు.

## టియుఎఫ్ మండల కన్వీనర్‌గా కుంభం రాజు

**కొహెడ, జనవరి 18, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన కుంభం రాజును తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టియుఎఫ్) మండల కన్వీనర్‌గా నియమిస్తూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు కుంభం రాజుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో-అర్డినేటర్ గోవిందు వెంకటేశం నేత చేతుల మీదుగా నియామకం పత్రాన్ని అందజేశారు.

## ఓటరుగా పేరు నమోదు చేసుకోండి : తహసీల్దార్

**చిన్నశంకరంపేట, జనవరి 18, ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదుచేసుకోవాలని తహసీల్దార్ మన్నన్ అన్నారు. గురువారం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ ఈ నెల 20,21 వ తేదిలలో ప్రతి గ్రామంలో ప్రత్యేక ఓటు నమోదు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని, ఓటరు జాబితాలో తప్పులు ఉంటే సరిచేసుకోవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## లింగాపూర్‌లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**తొగుట, జనవరి 18, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని లింగాపూర్‌లో గురువారం భారత ప్రధాన మంత్రి మోడీ ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి గాంధారి లతానరేందర్‌రెడ్డి, సర్పంచ్ రజిత శ్రీశైలం, నోడల్ అఫీసర్ దొమ్మాట యూనియన్ బ్యాంక్ మేనేజర్ దీపక్ కుమార్, సర్పంచ్ బొడ్డు నర్సింలు యాదవ్, బిజెపి నాయకులు బాల రాజు, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

# ఎన్‌టిఆర్‌కు ఘన నివాళులు



నారాయణఖేడ్‌లో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం



జహీరాబాద్‌లో విగ్రహానికి...



నారాయణఖేడ్‌లో...

**జహీరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:**

ప్రముఖ సినీ నటులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను గురువారం పట్టణంలో తెలుగు దేశం నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని రామనగర్ చౌరస్తాలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఎన్‌టిఆర్ తెలుగు రాష్ట్రాలకు (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్) అందచేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బండమీది శ్రీనివాస్, సురేష్, కె.రాంచందర్. ఎం.ఆంజనేయులు, టి.శివన్న, చెంగల్ జైపాల్, నాగరాజ్, లక్ష్మణ్, సయ్యద్ జమీర్ పాల్గొన్నారు.

**నారాయణఖేడ్‌లో...**

**నారాయణఖేడ్, జనవరి 18 ప్రభాతవార్త:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి వేడుకలను నారాయణఖేడ్‌లోని కరస్‌గుత్తి రోడ్డులోగల ఎస్‌వి ఎస్ సిమెంట్ ఏజెన్సీ దుకాణంలో ఆయన అభిమానులు జరుపుకున్నారు. గురువారం ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అర్థం విశ్వనాథం, మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నూతన మండలాలను ఏర్పాటుచేసిన ఘనత ఎన్టీరామారావుదే అన్నారు. ఈ కార్యక్రమంలో దిల్‌దార్‌ఖాన్, బాలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో...**

**హుస్నాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :**

బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషిచేసిన గొప్ప వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు అని టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ బత్తుల శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన 28వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ నాయకులతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

తెలుగురాష్ట్రాలలో ఎన్టీఆర్ పరిపాలన సృష్టి ఉన్నంతవరకు ప్రజలు గుర్తుంచుకుంటార న్నారు. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అఖండ విజ యం సాధించి ముఖ్యమంత్రి అయిన ఘనత ఒక్క ఎన్‌టిఆర్‌కే దక్కుతుందన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే పేదలకు రూ. 2 కిలో బియ్యం, మద్యపానం నిషేధంలాంటి చట్టాలు తెచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెరుమండ్ల మల్లాగౌడ్, బత్తుల శంకర్, హసన్ పాల్గొన్నారు.



ఆధునిక సాంకేతికతపై రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## రైతులకు ఆధునిక సాంకేతికతపై అవగాహన

**నాగల్‌గిద్ద, జనవరి 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముక్తాపూర్, వన్వార్, పూసలపాడు గ్రామాల్లో గురువారం వ్యవసాయ అధికారులు రైతులకు ఆధునిక సాంకేతికతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో డ్రోన్ స్ప్రేయర్ ఆధునిక యంత్రీకరణ ద్వార రైతులకు కూలీల కొరత లేకుండా చేయడంతో పాటు తక్కువ సమయంలో ఎక్కువ వస్తీర్ణంలో పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టవచ్చని ఏఈఓ మైపాల్ రైతులకు వివరించారు. రైతులు అడిగిన పలు ప్రశ్నలకు ఏఈఓ మైపాల్ నివృతి పర్చారు.

## అట్టహాసంగా ప్రారంభమైన క్రీడలు



**హుస్నాబాద్‌టౌన్, జనవరి 18,ప్రభాతవార్త :** అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఎబివిపి) ఆధ్వర్యంలో స్వామి వివేకానంద,నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిల సందర్భంగా ఆ సంఘం హుస్నాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం మొదటి రోజు వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘటన మంత్రి లక్ష్మిపతి మాట్లాడుతూ స్వామి వివేకానంద అతి చిన్న వయస్సులోనే ప్రపంచ దేశాలలో మన దేశ సంస్కృతిని చాటిచెప్పారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్య,నాయకులు రాకేష్, చరణ్, రాజేష్, రాజు, సందీప్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రత్యేక ఓటరు నమోదు'ను సద్వినియోగం చేసుకోవాలి

### ఆర్డీవో శ్రీనివాసులు

**నర్సాపూర్, జనవరి 18, ప్రభాతవార్త:** ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 20, 21 తేదీలలో నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లోని భూత్ లేవల్ అధికారులు పోలింగ్ భూతుల యందు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. జనవరి1 వ తేదీ 2024 సంవత్సర నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు పారం 6 ద్వార వారి పేర్లను భూత్ లేవల్ అధికారుల వద్ద ఓటరుగా నమోదు చేయించుకోవాలన్నారు. అదేవిదంగా పారం 7 ద్వార మరణించిన వారిపేర్లను, డబుల్‌గా నమోదైన వారిపేర్లను తొలిగించుకోవాలన్నారు. కాగా ఫారం 8 ద్వార పేర్లల్లో ,ఫొటోలో సవరణలు చేసుకోవాలని చిరునామా మార్పులను దివ్యాంగుల గుర్తింపు మొబైల్ నెంబర్ అప్‌డేట్ చేసుకోవా ని ఆయన సూచించారు. అంతేగాక ఒక పోలింగ్ భూత్ నుంచి మరొక పోలింగ్‌బూత్‌కు మార్చుటకు సవరణలు చేసుకునే అవకాశముందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## నేటి నుంచి నారాయణపూర్‌లో ఉర్సు ఉత్సవాలు

**నర్సాపూర్, జనవరి 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ లాల్‌షా ఖాద్రి ఉర్సు మౌలాదర్గా మొదటి వార్షికోత్సవంలో బాగంగా ఉర్సు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నారాయణపూర్ సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ ఫాతీమా అబుబాయ్ తెలిపారు. ఈ మేరకు నారాయణపూర్ సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ ఫాతీమా అబుబాయ్ అధ్వర్యంలో ఉర్సు ఉత్సవాలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగనున్నాయని తెలిపారు. ఈ మూడు రోజుల పాటు జరుగనున్న ఉర్సు ఉత్సవాలకుముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి , మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌రావు లు హాజరవుతున్నట్లు సర్పంచ్‌మహ్మద్ ఇస్రత్ ఫాతీమా అబుబాయ్ తెలిపారు. ఈ ఉర్సు ఉత్సవాలకు గ్రామ ప్రజలతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఆజంబాయ్, అబుబాయ్, బాబాబాయ్, ఖాలీద్‌బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియెట్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**నర్సాపూర్, జనవరి 18, ప్రభాతవార్త:** గిరిజన గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో చేరడానికి గరిజన విద్యార్థుల నుండి దరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గిరిజన విద్యా సంస్థ ల మెదక్ , నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలా ప్రాంతీయ సమన్వయకర్త ఎస్. సంపత్ కుమార్, స్థానిక గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ జె.బిక్షమయ్య తెలిపారు. గురువారం వారు నర్సాపూర్ సమీపంలోని గురుకుల కళాశాలలో మాట్లాడుతూ, గురుకుల ఇంటర్మీడియెట్ 2024..2025 సంవత్సరానికి గాను ఎంపిసి. బైపిసిలలో చేరెందుకు విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న గిరిజన బాలబాలికలు ఎస్టీ విద్యార్థులు మాత్రమే దరఖాస్తులను వైబ్ సెట్‌ల ద్వార 200 వందల ఫీజు చెల్లించి ఫిబ్రవరి 5 వ తేదీ లోగాదరకాస్తులు చేసుకోవాలని వారు సూచించారు. అదేవిదంగా ఈ కళాశాలలో ఇంటర్మీడియెట్ తో పాటు ఐఐటి,జేఈఈ,నీట్,ఎంపెట్ ఇతర ఉన్నత విద్యలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని గిరిజన విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంవిఐ జనార్ధన్‌రెడ్డి

## రోడ్డు భద్రత పాటించండి..ప్రమాదాలను అరికట్టండి...

### ఎంవిఐ జనార్ధన్‌రెడ్డి

**హుస్నాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :** రహదారి భద్రతను విధిగా అందరూ పాటించాలని జాగ్రత్తగా వాహనాలను నడుపుతూ ప్రమాదాలను అరికట్టాలని దీంతోనే కుటుంబ సభ్యులు హాయిగా ఉంటామని హుస్నాబాద్ మోటార్‌వెహికిల్ ఇన్స్ పెక్టర్ టి జనార్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం హుస్నాబాద్ కార్యాలయంలో కార్యాలయానికి విచ్చేసిన ప్రజలకు జాతీయరోడ్డుభద్రతా వారోత్సవాల సందర్భంగా అవగాహన కల్పిస్తూ వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలపై వివరిస్తూ ఈ ప్రమాదాలను అరికట్టాల్సిన అవపరం ఉందని దీంతోనే మనము మనపై ఆధారపడిన మన కుటుంబాలు హాయిగా జీవించగలుగుతామని ఆయన సూచించారు. ఈ భద్రతా కార్యక్రమాలు ఈనెల 15నుండి ఫిబ్రవరి 14వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ద్విచక్రవాహనం ప్రయాణీకులు విధిగా హెల్మెట్ ధరించాలని అలాగే ఇతర వాహనాలవారు సీటుబెల్టును దరించి వాహనం నడపాలని వారికి చెప్పారు. సక్రమంగా నిబంధనలకనుగణంగా వాహనం నడుపుతూ ప్రమాదాలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితిలో మధ్యం తాగి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహన దారులు త్రిబుల్‌రైడ్ చేయకూడదని తద్వార జరిగే ప్రమాదాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిసెంట్ పి అశోక్‌కుమార్, టెక్నికల్ ఇంజనీర్ సపోర్ట్ ఇంజనీర్, చైగన్యతో పాటు రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఫార్మాసిస్టుల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

**మెదక్ అర్బన్, జనవరి 18 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా వైద్యారోగ్య శాఖలో పనిచేస్తున్నటువంటి ఫార్మాసిస్ట్‌లు గురువారం మెదక్ పట్టణంలోని డిప్యూటీ డీఎంహెచ్‌వో కార్యాలయంలో సమావేశం ఏర్పాటుచేసి నూతన జిల్లా కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అలాగే పీహెచ్‌సీ స్థాయి నుండి మొదలుకొని రాష్ట్రస్థాయివరకు ఫార్మాసిస్ట్‌లు విధి నిర్వహణలో నిర్విరామంగా కృషి చేస్తూ ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించడం జరిగింది. జిల్లా కార్యవర్గ సభ్యుల ఎన్నిక రాష్ట్ర ఫార్మాసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా అధ్యక్షులుగా జయశ్రీ, సంతోష్‌ప్రసాద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, విజయ, సతీషన, జిల్లా జనరల్ సెక్రటరీలుగా మధుసూదన్, మహిపాల్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రవి, ప్రసన్న, జిల్లా ట్రెజరర్‌గా సరిత, ఎక్సిక్యూటీవ్ మెంబర్స్‌గా భద్రప్ప, మాధవి, శారద, అడ్వైజరీ కమిటీ మెంబర్స్‌గా లింగయ్య, రామ్మోహన్, రాజేశ్వర్‌లను ఎన్నుకున్నారు.

## ఔటర్ రింగ్ రోడ్డుతో నష్టం జరగకుండా చూడాలి

**కొండపాక, జనవరి 18, ప్రభాతవార్త**

ఔటర్ రింగ్ రోడ్డను ఇండ్లు కోల్పోకుండా ఊరి బయట నుండే బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టలని బందారం గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మాణం చేసి తహసీల్దార్ శ్రీనివాస్ అందించారు. గురువారం మండల పరిధిలోని బందారం, దుద్దెడ గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించారు. బందారంలో ఔటర్‌రింగ్ రోడ్డు నిర్మాణంలో పేదలకు చెందిన 100 ఇండ్లు కోల్పోవలసి వస్తుంది కాబట్టి ఊరు బయట నుండి బైపాస్ రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరారు. అదే విధంగా దుద్దెడలో పొలాల మధ్య నుండి నూతనంగా రోడ్డు వేయకుండా గతంలో ఉన్న పాత రోడ్డు వెంబడి మాత్రమే రింగ్ రోడ్డు వెడల్పు చేయాలని రైతులు కోరారు. గ్రామస్తులు స్థల సేకరణ నిలిపియాలని కోరారు. ఈ విషయాన్ని పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రజిత, ఎఈ, గ్రామస్తులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.



బందారంలో రైతులతో సమావేశమైన తహసీల్దార్ శ్రీనివాస్

### గురుకుల విద్యాలయాల్లో

## ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సిర్గాపూర్, జనవరి 18 ప్రభాతవార్త :** నల్లవాగు గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో చదువుకునేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ పాండు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ 5వ తరగతితో ప్రవేశానికి ఈనెల 20వ తేదీలోగా ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వచ్చేనెల ఫిబ్రవరి 11వతేదీ అర్హత పరీక్ష ఉంటుందని అన్నారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు విద్యను అందించేందుకు శిక్షణ కలిగిన ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించిందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని ఆయన కోరారు. మిగతా వివరాలకు కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని కోరారు.

**మైనార్టీ రెసిడెన్షియల్‌లో...**

**సదాశివపేట, జనవరి 18, ప్రభాతవార్త:** మైనారిటీ రెసిడెన్సియల్ పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాకేష్‌పులి తెలిపారు. పాఠశాలలో 5వ తరగతిలో 60 సీట్లు, నాన్ మైనారిటీ సీట్లు 20, 6వ తరగతిలో 10, 7వ తరగతిలో 8, 8వ తరగతిలో 5 సీట్లు ఉన్నాయన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపిసి, బైపిసి గ్రూపుల్లో విద్యను ఆర్జించే అవకాశాలు ఉన్నాయన్నారు. ఫస్ట్‌ఇయర్‌లో 40 సీట్లు ఉన్నాయని, అందులో 30 మైనారిటీలకు, 10 నాన్ మైనారిటీలకు ఉన్నాయన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. విద్యార్థులు ఆధారకార్డు జిరాక్సు, 2 ఫొటోలు, నాన్ మైనారిటీకి ఆదాయ, కుల, లోకల్ సర్టిఫికెట్లు, ఫోన్ నంబర్లతో ధరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాకేష్ పులి వివరించారు. పూర్తివివరాలకు 7331170819/ 8639993967లను సంప్రదించాలని ప్రిన్సిపల్ సూచించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే దశాబ్ది ఉత్సవాల్లో సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం, 2024 నూతన సంవత్సరం డైరీ ఆవిష్కరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. దశాబ్ది ఉత్సవాలు విజయవంతంగా ముగిసేందుకు రాష్ట్రంలోని వీరశైవ లింగాయత్ లింగబలిజ ఆత్మీయ బంధువులు అధిక సంఖ్యలో తరలిరావాలని పృథ్వీరాజ్ సూచించారు.

**మైనార్టీ గురుకుల పాఠశాలలో...**

**కంది, జనవరి 18, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టియంఆర్‌యస్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి మైనార్టీలు, నాన్ మైనార్టీలు ఫిబ్రవరి 6వ తారీఖు వరకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. 5వ తరగతిలో తాజా ప్రవేశాల కొరకు, 2024-25 విద్యా సంవత్సరానికి బ్యాక్‌లాగ 6, 7 8 తరగతుల్లో (మైనార్టీల ముస్లింలు, క్రైస్తవులు, పార్సీలు, జైనులు, సిక్కులు, బౌద్దులు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హులైన విద్యార్థులు మైనార్టీ గురుకులంలో విద్యను అందుకునేందుకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## 20న దశాబ్ది ఉత్సవాలు

**మునిపల్లి, జనవరి 18, ప్రభాతవార్త:** ఈ నెల 20వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో రాష్ట్ర వీరశైవ లింగాయత్-లింగబలిజ సంఘం దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## జోగిపేట పోస్టాఫీసులో రైల్వే రిజర్వేషన్ సేవలు

**జోగిపేట, జనవరి 18, ప్రభాతవార్త:** జోగిపేట పోస్టాఫీసులో రైల్వే ప్యాసింజర్ రిజర్వేషన్ సేవలను పునరుద్ధరించినట్లు సంగారెడ్డి పోస్టాఫీస్ సూపరింటెండెంట్ ఎం.వి.మురళికుమార్ తెలిపారు. గురువారం నుండే ఈ సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన మురళికుమార్ సూచించారు.

## 22న ప్రతి ఇంట పండగలా నిర్వహించాలి : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, జనవరి 18,ప్రభాతవార్త:** అయోధ్యలో నూతనంగా నిర్మించిన భవ్య రామ మందిరంలో ఈ నెల 22వ తేదీన నిర్వహించనున్న శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా పటాన్‌చెరులోని శ్రీకోదండ సీతారామస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అలంకరణలు, ప్రత్యక్షప్రసారం కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన దేవాలయాలతోపాటు ప్రజలు పండగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించుకొవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ కార్పొరేటర్ మెట్టు కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీ జైపాల్, మాజీ కార్పొరేటర్ సపనాదేవ్, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## మైనంపల్లిని కలిసిన మండల సర్పంచులు



మైనంపల్లి హనుమంతరావును కలిసిన సర్పంచులు

**చిన్నశంకరంపేట, జనవరి 18,ప్రభాతవార్త:** మండల సర్పంచులు మెదక్, మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును భాగ్యనగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో పట్టణ సర్పంచి రాజిరెడ్డి, మంచాల లక్ష్మణ్, బందెల ప్రభాకర్, బిక్షపతిగౌడ్, దయానంద్‌యాదవ్, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ ఆవుల గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు .

## గురుకులలో ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పెంపు

**హుస్నాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :** సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతి ప్రవేశాల దరఖాస్తుల గడువు జనవరి 20వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ మంగళపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గురుకుల పాఠశాలల్లో తమ పిల్లలను చదివించాలనుకునే తల్లితండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, దరఖాస్తును ఆన్‌లైన్ సెంటర్‌లలో 20వ తేదీలోపు పాఠశాల వెబ్‌సైట్‌లో చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 11న రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.

## సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపిన మాల మహానాడు కార్యకర్తలు

**మెదక్ అర్బన్, జనవరి 18 ప్రభాతవార్త:** అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేదని మాలమహానాడు కార్యకర్తలు గురువారం మెదక్‌లోని రాందాస్ చౌరస్తా వద్ద సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. మాల మహానాడు కార్యకర్తలకు సర్ది చెప్పి సెల్ టవర్ పైనుంచి కిందకు దింపారు.



సెల్ టవర్ ఎక్కిన మాల మహానాడు కార్యకర్తలు